క్లుప్తంగా

వ్యాసరచన పోటీలు



దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం ఉన్నత పాఠశాలలో జనాభా పెరుగుదల సమస్యలపై బుధవారం లైయన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూరు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వైష్ణవి, సతీష్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరయ్య బహుమతులు అందజేశారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆహ్వానం

పెద్దవంగర: జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ సమాఖ్య అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 20న ప్లాస్టిక్ రహిత దినోత్సవం, తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ జన్మదినం కావడంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని సూచించారు. 'ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలి' అనే అంశంపై విద్యార్థులు తెలుగులో రాయాల్సి ఉంటుందన్నారు. వరాలకు 93940 05600 సంప్రదించాలని తెలిపారు.

లారీ బోల్తా

దంతాలపల్లి: మండలం బీరిశెట్టిగూడెం శివారు పంతులుతండా దగ్గర ఖమ్మం వరంగల్ జాతీయరహదారిపై అదుపుతప్పి కర్రలారీ బుధవారం బోల్తా పడింది. రాజమండ్రి నుంచి బల్లార్ష జమాయిలి కర్రలోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడ్డట్లు స్థానికులు తెలిపారు. డైవర్, ఓనర్ కర్ణాకర్‌కు స్వల్ప గాయాలు కావడంతో పోలీసులు తొర్రూరులోని ఓ ఆస్పత్రికి తరలించారు.

'ఓపెన్' అడ్మిషన్లు ప్రారంభం

దంతాలపల్లి: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ సెంటర్‌లో టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ఈ నెల 10 నుంచి ప్రారంభయినట్లు సెంటర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ యాకుబ్ ఆలీ బుధవారం తెలిపారు. 14 సంవత్సరాల వయసు నిండినవారు టెన్త్ అడ్మిషన్ పొందొచ్చని తెలిపారు. ఇంటర్ అడ్మిషన్‌కు 10వ తరగతి ఉత్తీర్ణత, ఆధార్, కులం, పుట్టిన తేది ధ్రువపత్రాలు కావాలని తెలిపారు.

'బీజేపీతోనే అభివృద్ధి'

గూడూరు: తెలంగాణలో బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని భూపతిపేట, ఆదివారంపేటతండాలో బీజేపీ జెండా ఆవిష్కరించి పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోతీలాల్, సురేందర్, మాజీ ఎంపీపీ వెంకన్న, శ్రీశైలం, వెంకన్న, రాంబాబు, గోపి, సురేందర్ పాల్గొన్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి

గార్ల: మండలంలోని పలు పంచాయతీల్లో డ్రెయినేజీలు నిర్మించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అంజనాపురంలో కురిసిన భారీ వర్షానికి రహదారిపై నిలిచిన నీరు ఇళ్లలోకి చేరుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆయన పేర్కొన్నారు.

ఉద్యమిద్దాం

చిన్నగూడూరు/కొత్తగూడ: పాత పెన్షన్ సాధనకై ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని ఉపాధ్యాయులు ముక్తకంఠంతో నినదించారు. పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను బుధవారం కొత్తగూడ మండలకేంద్రంలో ఓటాయి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామ్ ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. హెచ్‌ఎంలు రెహమాన్, లలిత, ఉపాధ్యాయులు కొలిపాక శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వర్‌రావు, సురేష్, హారతి, సోనీ, జ్యోతి పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించాలి

దంతాలపల్లి: మండలం దొనకొండ గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. బుధవారం గ్రామంలో విలేకర్లతో మాట్లాడిన గ్రామస్తులు గ్రామంలో ఏర్పడే విద్యుత్ సమస్యపై గోడు వెలిబుచ్చారు. మార్చి నుంచి చిన్న గాలి, వర్షం వచ్చినా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. సర్పంచ్ సొప్పరి ఉప్పలయ్య, లింగయ్య, శ్రీనివాస్, లింగయ్య, భద్రయ్య, విష్ణ, వీరభద్రచారి పాల్గొన్నారు.

మరిపెడలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నర్సింహులపేటలో..



మహబూబాబాద్: ఆందోళన చేస్తున్న నాయకులు



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం



డోర్నకల్: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తెలంగాణలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్ బదులు ఎనిమిది గంటల సరఫరా చేయాలని.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఆందోళనలు చేపట్టారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి, రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



గూడూరులో..



కొత్తగూడ: రాస్తారోకో చేస్తున్న నాయకులు



చిన్నగూడూరులో..



కేసముద్రంలో..



తొర్రూరులో..



గంగారంలో..

బెదిరింపులు, దాడులకు భయపడను

● డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి: దాడులకు, దౌర్జన్యాలకు, బెదిరింపులకు రెడ్యానాయక్ భయపడనని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం నేరడ శివారు చీమ్లా తండా జీపీ పరిధిలోని బంగ్యా తండా, నేరడలో జరిగిన గొడవల సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 1989 నుంచి ఇలాంటి గొడవలు చూస్తున్న భయపడిపోయి ఉండేవాడినైతే ఇప్పటి వరకు రాజకీయాల్లో ఉండేవాడిని కాదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. గతంలో ఎర్రర్ల, బాల్నె ధర్మారం, నల్లెల్లలో పెద్ద ఎత్తున దాడి చేశారని, నా కార్యకర్తలు విషయం తెలుసుకుని వేలాది మంది కార్యకర్తలు తోడు వచ్చారని వివరించారు. నాటినుంచి నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం ఆయన నేరడ, ఎలక్‌చెట్టు తండా, చీమ్లా తండా, కాకులబోడు తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సర్పంచ్‌లు అమిరిబాయి, శ్రీనివాసాచారి, మంగీలాల్, కౌసల్య, ఎంపీపీ పద్మావతి, సరస్వతీ, మహేష్, తోటలాలయ్య, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే

నేరడ శివారు కాకులబోడు తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడామైదానంలో బుధవారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కబడ్డీ ఆడి అలరించారు.

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



కేసముద్రం: అర్ధనగ్న ప్రదర్శనలో జీపీ కార్మికులు

మహబూబాబాద్ రూరల్ /కురవి/బయ్యారం/కేసముద్రం: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏడో రోజు గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేస్తున్న సందర్భంగా బుధవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి దుడ్డెల రామ్మూర్తి మాట్లాడారు. కేసముద్రంలో జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు.

వెదజల్లే పద్ధతితో పెట్టుబడి ఆదా

గార్ల: వరిపంటలో వెదజల్లే పద్ధతి పాటించడం ద్వారా ఎకరాకు రూ.8వేల నుంచి రూ.10వేల వరకు రైతులకు పెట్టుబడి మిగులుతుందని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. బుధవారం గార్లలో వెదజల్లే పద్ధతి ద్వారా వరిపంట సాగు చేస్తున్న రైతు పొలంలో ఆయన క్షేత్ర ప్రదర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. 10 నుంచి 15 రోజుల ముందే వరిపంట కోతకు వస్తుందని వివరించారు. కలుపు నివారణకు వరి విత్తనం వెదజల్లిన 2 రోజులకు పెండిమిథాలిన్ లీటరు ఒక ఎకరానికి పిచికారీచేయాలని, వరి మొక్కలు మొలిచిన 25 రోజులకు నామిని గోల్డ్ కలుపు మందును పిచికారీ చేయాలని తెలిపారు. దీని ద్వారా కలుపు కూలీల ఖర్చు రైతుకు ఉండదని వివరించారు. ఏఈఓ మనోజ్, రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ రామారావు

రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

గూడూరు: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. జెడ్పీకోఆప్షన్ ఖాసీం, ఎంపీడీఓ రోజారాణి, తహసీల్దార్ అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

బంద్ విజయవంతం

ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించడంతోపాటు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఆయా సంఘాల బాధ్యులు తెలిపారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్‌లో..



కొత్తగూడ: కళాశాలలో..

రేవంత్ వ్యాఖ్యలను వక్రీకరించొద్దు

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసి, జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్ వద్దని అనలేదని ఈసందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట: కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



డోర్నకల్: ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



బయ్యారం: కొత్తపేట సబ్‌స్టేషన్ ఎదుట



కేసముద్రం: ఇనుగుర్తిలో..



పెద్దవంగర: వడ్డెకొత్తపల్లి సబ్‌స్టేషన్ ఎదుట..



గార్ల సబ్‌స్టేషన్ ఎదుట..

రాహుల్‌గాంధీ వెంటే ప్రజలు

కేసముద్రం: వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ పోటీచేయకుండా అడ్డుకునేందుకు బీజేపీ ఎన్నికుట్రలు చేసిన ప్రజలు ఆయన వెంటనే ఉంటారని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ మౌన దీక్ష గంటపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక, బీజేపీ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అధ్యతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టీపీసీసీ ఆదివాసి చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, దస్రూనాయక్, ప్రసాద్‌నాయక్, మురళీనాయక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వి.హనుమంతరావు

పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ప్రసన్నరాణి

మహబూబాబాద్: సీఎం కేసీఆర్ మానుకోట మున్సిపల్‌కు మంజూరు చేసిన రూ.50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన పనులు త్వరగా ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలని చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడారు. వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, ఉపేందర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

డోర్నకల్: మండలంలోని మన్నెగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి పూల్‌చంద్ పరిశీలించారు. వందమందికి పైగా విద్యార్థులు పాఠశాలకు హాజరుకాగా వారికి వడ్డించిన భోజనాన్ని ఎంఈఓతో పాటు కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆంగోత్ లక్ష్మా పరిశీలించారు. హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయులు ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

పేదలకు అండ సీఎంఆర్‌ఎఫ్



మహబూబాబాద్: పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 89 మంది లబ్ధిదారులకు ఎంపీ అందచేశారు. పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌పాషా, రాము, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నెల్లికుదురు: బీఆర్‌ఎస్ మండల మీడియా ఇన్‌చార్జ్‌గా మండంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఎడ్ల మహేష్‌ను నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



మహేష్

గార్ల: తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గార్లకు చెందిన పిడమర్తి రమేష్ నియమితులయ్యారు.

భూమిపూజ

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని నడివాడ గ్రామంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిగె రాంమూర్తి, మందుల రఘు, చిదిరాల ఉప్పలయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

మహబూబాబాద్: ఆల్ ఇండియా యాదవ సంఘం జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్‌ను సంఘం జిల్లా నాయకులు జిల్లా కేంద్రంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎడ్ల వేణు మాధవ్, పోతురాజు, శ్రీను, రాజు, రమేష్, వెంకన్న, దిలీప్, వేణు ఉన్నారు.

సరుకులు అందజేత

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని బూడిదిగడ్డ తండాకు చెందిన అంగోత్ విజయ్ ఇటీవల మృతిచెందగా తండా వాసులు బాధిత కుటుంబానికి ఏడాదికి సరిపడా సరుకులను బుధవారం అందజేశారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

గార్ల: మండలంలోని పినిరెడ్డిగూడెం, చిన్నకిష్టాపురం పంచాయతీల్లో జిల్లా పరిషత్ నిధులు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం పనులకు జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపీపీ శివాజీచౌహాన్ బుధవారం శంకుస్థాపన చేశారు. జ్యోతి నరసింహ, రాజకుమారి, మురళి పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి



మహబూబాబాద్: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. సీఐటీయు అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ.. 2022 మార్చి 15న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించినప్పటికీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓ వెంకటరమణకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, సుజాత, యాకమ్మ, రాధిక, సరిత, వేముల రుజన్య, నాగన్న, శ్రీనివాస్, మల్లయ్య, మల్లేష్, సుగుణమ్మ, పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు

మరిపెడ: దివ్యాంగులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ సంవత్సర కాల పరిమితితో ఆర్టీసీ ఉచిత బస్‌పాస్‌లు జారీ చేస్తుందని బస్సుపాస్‌ల ఇన్‌చార్జులు వెంకటేశ్వర్లు, రాములు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో 27మంది దరఖాస్తులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జలగం విజయ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తు దారులకు మూడు రోజుల్లో బస్‌పాస్‌లు అందజేస్తామని తెలిపారు.

మానుకోటకు తరలిన కాంగ్రెస్ నాయకులు

గూడూరు: జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ గర్జన సభకు మండల కేంద్రం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ బీసీ నాయకులు బుధవారం తరలివెళ్లారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ వేం వాసుదేవరెడ్డి, బీరం శ్రీపాల్‌రెడ్డి, ముత్యం రవి, తదితరులు ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కాకపోవడంతో సభ వెలవెలబోయింది. కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవడంతో మండల సమస్యలపై సమగ్ర చర్చ జరగలేదు. బుధవారం మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ వల్లూరి పద్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రామకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు మోసిన్‌బేగ్, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితోనే పురోగతి

పెద్దవంగర: మహిళల ఆర్థికాభివృద్ధితోనే కుటుంబం.. దేశం పురోగతి సాధిస్తుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని పోచంపల్లిలో ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ యాదలక్ష్మి, ఎంపీటీసీ బానోతు విజయతో కలసి ప్రారంభించారు. ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ జ్యోతిర్మయి, వైస్ ఎంపీపీ కల్పన పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉషాదయాకర్‌రావు